ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.18.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు అస్సాంలోని నాగావన్ జిల్లాలో కలియాబోర్ వద్ద రూ.6,950 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించనున్న కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.
2. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులు శిల్పకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'పీఎం విశ్వకర్మ హాట్ 2026' ప్రదర్శన ఈరోజు ఢిల్లీ లో ప్రారంభమైంది.
3. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ రోజు దట్టమైన పొగమంచు కారణంగా జనజీవనం అస్తవ్యస్తం అయింది.
4. భారత న్యూజీ లాండ్ జట్ల మధ్య మూడవ వన్ డి మ్యాచ్ ఈ రోజు ఇండోర్ లో జరుగుతుంది.

-------------------------

**REV. EVE PM ASSAM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు అస్సాంలోని నాగావ్ జిల్లాలో కలియాబోర్ వద్ద 6,950 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించనున్న కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 86 కిలోమీటర్ల పొడవు కలిగిన ఈ ఎలివేటెడ్ కారిడార్ పర్యావరణానికి అనుకూలమైన జాతీయ రహదారి ప్రాజెక్టు. ఇందులో కాజిరంగా జాతీయ ఉద్యానవనం గుండా వెళ్లే 35 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ ఉండగా, పార్కులోని సమృద్ధమైన జీవ వైవిధ్యాన్ని కాపాడుతూ ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టు

నాగావ్, కార్బీ ఆంగ్‌లాంగ్  గోలాఘాట్ జిల్లాల గుండా వెళ్లి, ముఖ్యంగా డిబ్రూగఢ్  టిన్సుకియా వంటి అప్పర్ అస్సాం ప్రాంతాలకు అనుసంధానాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఎలివేటెడ్ వన్యప్రాణి కారిడార్ జంతువుల నిరాఘాట సంచారాన్ని నిర్ధారించడంతో పాటు మానవ–వన్యప్రాణి ఘర్షణను తగ్గిస్తుంది. కలియాబోర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోదీ, కాజిరంగా కేవలం ఒక జాతీయ ఉద్యానవనం మాత్రమే కాకుండా అస్సాం ఆత్మ అని అన్నారు. యునెస్కో కాజిరంగాను ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో కాజిరంగాకు వచ్చే పర్యాటకుల సంఖ్య నిరంతరంగా పెరుగుతోందని కూడా ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## S/B – PM MODI

ప్రధానమంత్రి కలియాబోర్‌లోనే రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. కామాఖ్యా–రోహ్‌టక్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్  డిబ్రూగఢ్–లక్నో (గోమతి నగర్) అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వీటిలో ఉన్నాయి. బోడో శాంతి ఒప్పందం వల్ల బోడో సమాజానికి ఎంతో లాభం చేకూరిందని, వేలాది యువత ఆయుధాలు  హింసను విడిచిపెట్టి ప్రధాన జన స్రవంతి  లోకి లోకి వచ్చారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధానమంత్రి నిన్న గువాహటిలోని అర్జున్ భోగేశ్వర్ బరువా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన బగురుంబా ద్వౌ 2026 సంప్రదాయ బోడో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడో సమాజానికి చెందిన 10,000 మందికి పైగా కళాకారులు బగురుంబా నృత్యాన్ని ప్రదర్శించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన ప్రధానమంత్రి, శాంతి ఒప్పందం తర్వాత బోడోల్యాండ్ టెరిటోరియల్ రీజియన్ (BTR)లో జరిగిన అపూర్వమైన అభివృద్ధిని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన రూ.1,500 కోట్ల ప్యాకేజీ ఈ అభివృద్ధికి బలమని ఆయన చెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సంస్కృతులు, సంప్రదాయాలను గౌరవిస్తుందని, రాష్ట్రానికి ఇచ్చిన అన్ని హామీలను తమ ప్రభుత్వం

నెరవేర్చిందని మోదీ అన్నారు. ప్రధానమంత్రి రెండు రోజుల అస్సాం పర్యటనలో ఉన్నారు. రేపు ఆయన ఒక అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంతో పాటు రెండు రైళ్లను ప్రారంభిస్తారు. ఈ రోజు ఆయన నాగావన్ జిల్లాలోని కలియాబోర్ వద్ద ఉదయం 11 గంటల సమయంలో రూ.6,950 కోట్ల విలువైన కాజిరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ ఎలివేటెడ్ వైల్డ్‌లైఫ్ కారిడార్ జంతువుల నిరాఘాట సంచారాన్ని నిర్ధారించడంతో పాటు, మానవ–వన్యప్రాణి సంఘర్షణను తగ్గిస్తుంది. అలాగే రోడ్డు భద్రతను మెరుగుపరచి, ప్రయాణ సమయాన్ని తగ్గించి, పెరుగుతున్న ప్రయాణికులు సరుకు రవాణాకు మద్దతు ఇస్తుంది.

**NSD**

-------------------------

**EVE PM VISHWAKARMA HAAT**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద కళాకారులు శిల్పకారుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 'పీఎం విశ్వకర్మ హాట్ 2026' ప్రదర్శనను ప్రభుత్వం ఈరోజు నుంచి జాతీయ రాజధానిలో నిర్వహించనుంది. కేంద్ర సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ ఈ కార్యక్రమాన్ని ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు, వృత్తిపని వారు మొదలైన వారితో ఆయన ముచ్చటించారు. దేశంలోని సుసంపన్నమైన సాంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని స్మరించడమే కాకుండా వాటిని ప్రదర్శించడమే లక్ష్యంగా పీఎం విశ్వకర్మ హాట్ 2026 నిర్వహిస్తున్నారు. జాతీయ అంతర్జాతీయ కొనుగోలుదారులు, వివిధ రంగాల భాగస్వాములు, సాధారణ ప్రజల ముందుకు కళాకారుల చేతిపనులను తీసుకెళ్లేందుకు ఈ ప్రదర్శన ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 117కు పైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

**NSD**

-------------------------

**SUNDAY ON CYCLE**

ఆరోగ్యవంతమైన యువత దేశ అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి G కిషణ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన "Sundays On Cycle" 57 వ ఎడిషన్ లో కేంద్రమంత్రి ఈ ఉదయం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య భారత్ నిర్మాణం సాధ్యమనీ, శక్తివంతమైన ఆరోగ్యవంతమైన యువత సెవాందించినపుడే దేశం అభివృద్ధి చెందుతుందనీ అన్నారు.

**S/B – KISHAN REDDY**

కేంద్ర ప్రభుత్వం ఫిట్ ఇండియా కార్యక్రమంతో ఈ దిశగా పలు చర్యలు చేపట్టిందనీ చెప్పారు. జీవన విధానంలో వచ్చిన మార్పులు, ఆహారపు అలవాట్లు, తగ్గిన శారీరక శ్రమ, వాతావరణ మార్పులు లాంటి పలు కారణాలతో ప్రజల్లో ఊబకాయం సమస్యలు పెరుగుతున్నాయనీ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాల శాఖ నిర్వహించినా ఈ కార్యక్రమంలో క్రీడా, సామాజిక, రంగాల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు పాల్గొన్నారు.

**DESK**

-----------------------------

**UP**

ఉత్తరప్రదేశ్‌లో మౌని అమావాస్య సందర్భంగా లక్షలాది భక్తులు నదుల్లో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఇది ప్రయాగ్‌రాజ్‌లోని సంగమం వద్ద నిర్వహిస్తున్న వార్షిక మాఘ మేళాలో మూడవ ముఖ్యమైన స్నాన ఘట్టం కూడా. మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానం చేయడానికి తెల్లవారుజాము నుంచే గంగా, యమునా పౌరాణిక సరస్వతి నదులు కలిసే సంగమం వద్దకు భక్తులు భారీగా తరలివచ్చారు. కిన్నర్ అఖాడా సహా అనేక అఖాడాలకు చెందిన సాధువులు, సన్యాసులు కూడా సంగమంలో పవిత్ర స్నానం చేశారు. భక్తుల

సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనేక తాత్కాలిక పాంటూన్ వంతెనలు, గుడారాలు  భద్రతా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి పరిపాలన 3 కిలోమీటర్లకు పైగా పొడవైన ఘాట్లను సిద్ధం చేసింది. నిన్న ఒక్క రోజులోనే సుమారు కోటి 50 లక్షల మంది సంగమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ రోజు కూడా సుమారు 3 కోట్ల మంది సంగమ ప్రాంతంలో స్నానం చేస్తారని పరిపాలన అంచనా వేస్తోంది.

**NSD**

------------------------
**Maharashtra accident**
మహారాష్ట్రలో సోలాపూర్–పుణే జాతీయ రహదారిపై మోహోల్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు, మరో మహిళ గాయపడింది. నిన్న రాత్రి సుమారు 11 గంటల సమయంలో అతివేగంగా వెళ్తున్న కారు నియంత్రణ కోల్పోయి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బాధితులు మతపరమైన యాత్ర కోసం పన్‌వేల్ నుంచి అక్కల్కోట్‌కు ప్రయాణిస్తున్నారు.

**NSD**

------------------------
**EVE. IMD-WEATHER**
ఈరోజు ఉత్తరప్రదేశ్‌లో దట్టమైన నుంచి అత్యంత దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే వచ్చే రెండు నుంచి మూడు రోజుల పాటు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్  బిహార్‌లోని కొన్ని ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్  సిక్కింలో కూడా ఇలాంటి పరిస్థితులు రేపటి వరకు కొనసాగవచ్చని తెలిపింది. ఈరోజు తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్  ఒడిశాలో చలి గాలుల ప్రభావం కనిపించవచ్చని ఐఎండీ పేర్కొంది. అదేవిధంగా, వచ్చే రెండు రోజులలో వాయవ్య  మధ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సుమారు 2 డిగ్రీల సెల్సియస్ మేరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**WINGS INDIA**

ఆసియాలోనే అతిపెద్ద పౌర విమానయాన కార్యక్రమమైన 'వింగ్స్ ఇండియా 2026'ను ఈ నెల 28 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభించనున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమం ప్రపంచ విమానయాన రంగ భవిష్యత్తును ప్రదర్శించనుందని పేర్కొన్నారు.

**DESK**

--------------------------

**REV. WPL-CRICKET RESULT**

భారత న్యూజీ లాండ్ జట్ల మధ్య మూడవ వన్ డి మ్యాచ్ ఈ రోజు ఇండోర్ లో జరుగుతుంది. మధ్యాహ్నం 130కి ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------

**SANT ::JATIN DP-I**

**18.01.2026**

**DAY PM ASSAM**

Prime Minister Narendra Modi today laid the foundation stone of Kaziranga Elevated Corridor Project, worth over six thousand 950 crore rupees at Kaliabor, Nagaon district in Assam. The 86 kilometres long elevated corridor project is an environmentally conscious National Highway project. It will feature 35 kilometres of elevated wildlife corridor that will pass through Kaziranga National Park. The project aims to improve regional connectivity while ensuring protection of the park's rich biodiversity. The project will pass through Nagaon, Karbi Anglong and Golaghat districts and will significantly improve connectivity to Upper Assam, particularly Dibrugarh and Tinsukia. The elevated wildlife corridor will ensure uninterrupted movement of animals, reduce human-wildlife conflict.

Speaking at the launch of development works in Kaliabor, Mr Modi

said that Kaziranga is not merely a national park but the soul of Assam. He added that UNESCO has recognised Kaziranga as a World Heritage Site. PM Modi highlighted that in recent years, the number of tourists in Kaziranga has been increasing steadily.

**[BYTE - NARENDRA MODI]**

Prime Minister also flagged off two new Amrit Bharat Express trains at Kaliabor, Nagaon district, Assam. These trains are Kamakhya-Rohtak Amrit Bharat Express and Dibrugarh-Lucknow (Gomti Nagar) Amrit Bharat Express.

**<><><>DIPENDRA/MAIL/1155 HRS**

**SANT DP-I 18-01-2026**

**PM VISHWAKARMA HAAT**

Union Minister for Micro, Small and Medium Enterprises, Jitan Ram Manjhi today inaugurated PM Vishwakarma Haat 2026 in New Delhi. On the occasion, the Minister interacted with artisans, craftspeople and other exhibitors. The inauguration ceremony was also attended by Minister of State of MSME Shobha Karandlaje and other officials.

The exhibition aims to provide a prominent platform for artisans to exhibit and market their handcrafted products to national and international buyers, stakeholders and the general public. More than 100 artisans from all States and Union Territories across the country are participating in the event, making it a pan-India representation of diverse traditional skills and crafts. The event will culminate on the 31st of this month and will remain open to the public from 10:30 AM to 10:00 PM.

**SAMARTH/PH/AKSHIT/1145**

**SANT ::JATIN DP-I**
**18.01.2026**

**MAHARASHTRA ACCIDENT**

In Maharashtra, five persons lost their lives and one woman was injured in a tragic road accident on the Solapur-Pune National Highway near Mohol.The accident occurred late last night around 11 pm when a speeding car lost control and rammed into a roadside tree. The victims were travelling from Panvel to Akkalkot for a religious visit.The injured woman has been admitted to the government hospital in Mohol. Further investigation is underway.

**<><><>C PRARTHNA /MUMBAI / MAIL /1012 HRS**

**SHUKLA MP-II 18.01.2026**

**CRICKET- IND vs NZ**

In Men's Cricket, hosts India take on New Zealand in the decisive third and final ODI of the series at Holkar Stadium in Indore today. The match is set to start at 1:30 PM Indian Time. The series is currently tied at 1-all, with India winning the opening match and New Zealand bouncing back to win the second. Notably, New Zealand has toured India for bilateral ODIs since 1989 but have yet to win a series on Indian soil.

**CB/NANDINI/NET/0447**

**Uttar pradesh**

In Uttar pradesh, lakhs of devotees are taking a holy dip in the rivers on the occasion of mauni Amavasya. This is also the third important snan of annual religious event of Magh Mela, held at Sangam in Prayag raj.

**SHUKLA MP-I 18.01.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange colour warning for dense to very dense fog over Uttar Pradesh for today. The Met Department has forecast dense fog conditions at isolated places over the parts of Delhi, Haryana, Chandigarh, Punjab, and Bihar for next two to three days. Similar conditions are likely to prevail over Jammu and Kashmir, Ladakh, Uttarakhand, Sikkim and West Bengal till tomorrow. The weather agency said that cold wave conditions are expected in East Madhya Pradesh, Chhattisgarh and Odisha today. The Met Department further predicted a gradual rise in minimum temperatures by about 2 degree Celsius over northwest and central India for next two days.

**ADITYA/0725**